# సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
ఆదివారం 30 మార్చి 2025 : పేజీలు 8


## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

**- మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబు**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీని స్థాపించి పార్టీ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబునిచ్చారు. శనివారం బాబు కాలనీ సర్కిల్ నందు 35వ వార్డు,కోళ్లబైలు పంచాయతీ టిడిపి నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు,టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,డి.రమేష్ రెడ్డి,మోహన్ రెడ్డి,ఉపసర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి,రెడ్డి రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా జెండాను ఆవిష్కరించి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ మిగతా 2లో




-రాజంపేట నియోజకవర్గంలో వాడవాడలా ఎగిరిన టీడీపీ జెండా,,,

-తెలుగువారి ఆత్మగౌరవానికి 43 సంవత్సరాలు,,,

-బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వేదిక తెలుగుదేశం పార్టీ,,,

-అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే పయనం,,,

-ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయకత్వంలో పేదల అభ్యున్నతికి పాటుపడతం

-మంచి జరగాలంటే పసుపు జెండా ఎగరాలి,,,

-ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,,,

# చమర్తి ఆధ్వర్యంలో పసుపు జెండా రెప..రెపలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట నియోజక వర్గంలో వాడవాడలా పసుపు జెండా రెపరెపలాడింది. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోని అన్ని పంచాయతీలలో తెలుగు తమ్ముళ్లు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి జెండా ఎగురవేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి, కార్యకర్తలకు తెలుగుదేశం ఆవిర్భావం అటు తర్వాత జరిగిన పరిణామాలు, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను అందరికీ తెలియజేసే ప్రయత్నం చేశారు. అనంతరం కార్యాలయంలో కేక్ ని కట్ చేసి సంబరాలు చేశారు. అలాగే రాజంపేట జాతీయ రహదారిపై ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పి 43 సంవత్సరాలు అయ్యిందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి సంక్షేమం కోసం వేదికగా మారి,అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా, చంద్రబాబు లక్ష్యాలకు ఆదర్శంగా 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాజంపేట నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పసుపు జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారనీ, 43 ఏళ్ల క్రితం ఆత్మగౌరవం కోసం, బడుగుల అభ్యున్నతి కోసం వేసిన అడుగు నేడు ప్రపంచంలోనే తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని, ఒకవైపు పేదల అభ్యున్నతి తో పాటు, అభివృద్ధిని ఎలా ముందుకు తీసుకు వెళ్లాలో రాజకీయ పార్టీలకు నేర్పిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అలాంటి పార్టీలో తాము భాగస్వాములు అయినందుకు, అలాంటి నాయకుల వద్ద పనిచేసినందుకు తమకు గర్వంగా ఉందని, అలాగే మిగతా 2లో














# ఉగాది పర్వదినాన ప్రజల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆకాంక్ష**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు నూతన తెలుగు సంవత్సరాది "విశ్వావసు నామ" సంవత్సర శుభాకాంక్షలను మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ తెలియజేశారు.తెలుగు ప్రజల కొత్త సంవత్సరం ఉగాది పండుగతో ఆరంభమవుతోందని ఈ ఉగాది "విశ్వావసు నామ" సంవత్సరమని,అధిపతి రవి అంటే సూర్యుడు అని...రవి కిరణాలు ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షించారు.ఈ కొత్త సంవత్సరం కొత్తదనాన్ని,నూతనోత్సాహాన్ని తీసుకువచ్చే ఈ పండుగని ప్రతిఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు.తీపి,చేదు,కష్టాలు,సుఖాలు కలిసే జీవితం అనే నిజాన్ని ఉగాది పండుగ నొక్కిచెబుతుందని,ఏ పండుగ వచ్చినా బంధువులు,మిత్రులు సంతోషంగా జరుపుకోవడం మదనపల్లె ప్రజల ఐక్యతకు సూచిక అన్నారు. అందరికీ సంతోషం,ఆరోగ్యం,ఐశ్వర్యం,శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుతూ సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని పేరుపేరునా ప్రతిఒక్కరికీ నూతన తెలుగు సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.



## ఉప్పరపాటి గంగమ్మ ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** అన్నమయ్య ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట గ్రామంలో వెలసినట్టు ఉప్పలపాటి గంగమ్మ తల్లి జాతర ఆదివారం జరుగుతుంది. ఉదయం జాతర సందర్భముగా ముందుగానే ప్రత్యేక అలంకరణలతో గ్రామ కమిటీ సభ్యులు, పూజారి మురళి జాతర విశేషాలు తెలిపారు. ఈ జాతరకు చుట్టూ పక్కల గ్రామస్తులందరూ వేలాదిమందిగా అమ్మవారిని దర్శించుకుంటారని అక్కడ వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగినదని కమిటీ సభ్యులు మీడియా వారికి తెలిపారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిసిన చమర్తి సురేష్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని పార్టీ కేంద్ర కార్యాలయం నందు రాజంపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మదనపల్లె ఎన్నికల సమన్వయకర్త,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చమర్తి సురేష్ రాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇటీవల జరుగుతున్న తాజా పరిస్థితులపై, రాష్ట్ర అధ్యక్షుల వారికి క్షుణ్ణంగా వివరించడం జరిగిందని, త్వరలోనే జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటన ఉంటుందని వారి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి అన్ని పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.



# రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రామాపురం మేజర్ న్యూస్:** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండలం,గువ్వల చెరువులో గ్రామంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాను ప్రార్థిస్తూ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు. మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి, గాలివీటి సురేందర్ఎ, దేవదర్శన్ రెడ్డి వెంకటరామిరెడ్డి, చంద్రమౌళి, అంజనారెడ్డి, డాక్టర్ శీను, నియోజకవర్గ టిడిపి నాయకులు గువ్వల చెరువు ముస్లిం పెద్దలు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** కర్నూల్ రేంజి డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచన శనివారం ఏఎస్ఐ మోసెస్ మరియు హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలపై ఆటో డ్రైవర్లకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ విధిగా ఖాకీచొక్కాలు ధరించి, వాహనాలకు సంబంధించిన అన్నిపత్రాలను కలిగి ఉండాలని ఎఎస్ఐ సూచించారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం తాగి వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని లేనిపక్షంలో భారీ నిర్మాణాలు విధించే ఆస్కారం ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పట్ల గమనిస్తూ చెడు అలవాట్లు బానిసలు కాకుండా చూడాలని, ఆన్లైన్ బెట్టింగ్లు మరియు చెడు వ్యసనాలు వలన యువత పక్కదోవ పడుతారని వారిని నివారించడంలో తల్లిదండ్రుల దగ్గర పాత్ర అని ఆయన అన్నారు. వాహనాలు వేగంగా నడపడం వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోతే ప్రస్తుతం అమలవుతున్న జరిమానాలు విధిస్తారని దీనిని మండలంలోని ప్రతి వాహనదారుడు గమనించి మెలగాలని ఆయన తెలియజేశారు.

# రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రభాకర్ రెడ్డి

**-ఏడు స్థానాలకు ఆరు స్థానాలు గెలిచిన ప్రభాకర్ రెడ్డి ప్యానెల్**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో శనివారం జరిగిన ఉత్కంఠ పోరులో రాయచోటి బార్ సోసియేషన్ అధ్యక్షులుగా ఎన్. ప్రభాకర్ రెడ్డి విజయం సాధించారు. పోలైన 87 ఓట్లలో 48 ఓట్లు ప్రభాకర్ రెడ్డికి రాగా ప్రత్యర్థి అయిన రమేష్ రెడ్డికి 39 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ రెడ్డి ప్యానెల్ ఉన్న యు. ధనుంజయ్ కుమార్ ప్రత్యర్థి రామచంద్రారెడ్డి పై ఒక్క ఓటుతో గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా పి రెడ్డి భాష తన ప్రత్యర్థి పగడాల శ్రీనివాసులపై 11 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ట్రెజరర్ గా పోటీచేసిన ఆదిరెడ్డి నాయక్ తన ప్రత్యర్థి అయిన నాగరాజుపై 4 ఓట్ల మెజారిటీతో గెలిచారు. లైబ్రరీ సెక్రటరీగా టీవీ రమణ తన ప్రత్యర్థి రామ్ కుమార్ పై 2 ఓట్ల మెజారిటీతో గెలిచారు. స్పోర్ట్స్ కార్యదర్శిగా వెల్పుల సిద్దయ్య తన ప్రత్యర్థి కుంచపు బాలచంద్ర పై 15 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఎన్నికల అధికారిగా కే రాజ్ కుమార్ రాజు వ్యవహరించి సాయంత్రం 6 గంటలకు గెలిచిన అభ్యర్థులందరికీ డిక్లరేషన్ ఫామ్స్ అందజేశారు. ప్రభాకర్ రెడ్డి ప్యానల్ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా ఆయన మద్దతుదారులు అందరూ కూడా బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

(మొదటి పేజీ తరువాయి)సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారన్నారు.స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ప్రభంజనం సృష్టించారన్నారు. సినిమాల్లో అద్భుత నటన,రాజకీయాల్లో సుపరిపాలనతో ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్రవేశారని కొనియాడారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబులు తెలుగుదేశం పార్టీని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నా రన్నారు.కోటి మంది సభ్యత్వాలుగల పార్టీగా తెలుగుదేశం అవిర్భవించి చిందని గుర్తుచేశారు. అనంతరం స్థానిక మహిళల విజ్ఞప్తి మేరకు రాటకొండ శ్రీనివాసులు నాయుడు చొరవతో పిరమిడ్ ధ్యాన మందిరానికి స్థలం కేటాయించారు. దీంతో మహిళలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చమర్తి ఆధ్వర్యంలో పసుపు జెండా రెప రెపలు

(మొదటి పేజీ తరువాయి)రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి మంచి చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీ అని, అందుకే నేడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొని ఉందని, పసుపు జెండాలు రెపరెపలాడుతు న్నాయని, 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. పసుపు శుభ సూచికమని, పసుపు జెండా ఎగిరిన ప్రతి గ్రామము అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రతి మంచికి పసుపు అవసరమని, అలాంటి మంచి కోరుకునే పార్టీకి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని, ప్రజల కోసం, ప్రజల వలన, ప్రజలతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇదే స్ఫూర్తితో ప్రజలకు మేలు చేసేందుకు నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన తెలియజేశారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలో శనివారం తెలుగుదేశం పార్టీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల ఆదేశాల మేరకు టిడిపి పార్టీ జెండాను పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు ఎగురవేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ జెండాకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి టిడిపి నాయకులు చంద్రమౌళి చిట్టి రెడ్డి తిమ్మారెడ్డి ఎస్ కృష్ణయ్య ధనుంజయ బాలకృష్ణ. గంగయ్య. సుధాకర్. రాజా నాయక్ బి వెంకటేశు. సుబ్బరాయుడు. .ఎం.ఎల్. వెంకట్రామిరెడ్డి. సురేందర్ రెడ్డి. ఈశ్వరయ్య ఎస్ ఎస్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వత్తలూరులో...



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీలో అంగరంగ వైభవంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పంచాయతీకి చెందిన టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఎగరవేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని తెలుగు వారికి ప్రత్యేక గౌరవం గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దేశ రాజకీయాల్లో తెలుగువారికి సరైన గౌరవం లేని సమయంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవానికి ,ప్రతిష్ఠకు అద్దం పట్టేలా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 43 సంవత్సరాలు కావడం గర్వకారణమని, అటువంటి పార్టీలో సభ్యులుగా ఉండడం ఎంతో ఆనందంతో పాటు బాధ్యతను కలిగిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరే సుధాకర్ నాయుడు,టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య, మల్లి మరోతు, రజనీకాంత్ రెడ్డి, భీము శేఖర్ రెడ్డి, మరి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాపురంలో



**రామాపురం మేజర్ న్యూస్:** మండలం లోని కుమ్మర పల్లె గ్రామంలో శనివారం టిడిపి సభ్యత్వం కార్డ్ లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో, రాయచోటి నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనలతో, రామాపురం మండలం టిడిపి యువ నాయకుడు ప్రదీప్ కుమార్ రెడ్డి కోటిరెడ్డి రామాంజులు రెడ్డి 56 .57 బూత్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో, టిడిపి నాయకులు సురేందర్ రెడ్డి .దేవదర్శన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు వెంకటరమణ, కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరెడ్డి. భాస్కర్. రవి. నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ములకలచెరువులో



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు టీడీపీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళ అర్పించారు.తదుపరి తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజలచే ఎన్నో మన్ననలు పొంది ప్రజాసేవకై కృషి చేస్తూ సామాన్య ప్రజల పార్టీగా పేదవాడి ఆత్మ గౌరవాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలనగా ముందుకు సాగుతున్నది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో భేద భావనలు లేకుండా అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికై కృషి చేస్తున్నారని ప్రశంసించారు. మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు విజన్ తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని భవిష్యత్తులో బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. మన ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి వల్ల ఆంధ్రప్రదేశ్ లో ఐటీ కంపెనీల పెట్టుబడులు కూడ వస్తున్నాయని భవిష్యత్తులో టెక్నాలజీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కూడా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందిందని ఇకపై కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలసి బైక్ ర్యాలీగా వెళ్లి మూడు రోడ్ల కూడలిలో తెలుగుదేశం పార్టీ పథకాన్ని ఎగరావేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి పంచి పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ మెంబర్ పర్వీన్ తాజ్, మరియు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీడీపీ మండల, గ్రామ స్థాయి నాయకులు ఘనంగా నిర్వహించారు.

## ఒంటిమిట్టలో

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:**ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చెంది 43 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల





కేంద్రమైన ఒంటిమిట్ట ప్రధాన కూడలి వద్ద శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా కలిసి వేడుకలు నిర్వహించారు. ముందుగా విశ్వవిఖ్యాత నట ప్రపూర్ణ ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ స్థాపికుడు కీర్తిశేషులు నందమూరి .తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి జేజేలు పలుకుతూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో స్థాపించబడి 43 సంవత్సరాలు కావస్తోందని ఆనందించాల్సిన విషయం అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పార్టీ అని ప్రజల యోగక్షేమాలే పార్టీకి బలం అన్నారు. ఈరోజుకి కూడా తెలుగుదేశం పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరిస్తూ ఉండటం బ్రహ్మరథం పడుతుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. అలనాడు అన్నగారు తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్ర జనవాహినిచే నీరాజనాలందుకొని అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని ఈనాడు తాము కూడా అదే బాటలోనే ప్రయాణించి పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటామన్నారు. అదేవిధంగా ఒంటిమిట్ట మండలంలోని అన్ని పంచాయతీల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కాంట్రాక్టర్ వెంకటరమణ, కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, ఎం .వెంకటరమణ, నాగరాజు, రామాంజనేయులు, నరసింహులు, వెంకటసుబ్బయ్య, గిరీష్ పాల్గొన్నారు.






## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### -రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 6 మందికి బాధితులకు 11.23 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.తిక్కల భరత్ కుమార్ కు 60533 రూపాయలు, మార్కాపురం కృష్ణయ్య 42085 రూపాయలు, కే.ఉస్మాన్ భాష 31192 రూపాయలు, అతికారి గౌరీ 4 లక్షలు, ఎడ్లమూడి భ్రమరాంబ 7 లక్షలు, కావలి వెంకటరమణ 250000 రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు.



# అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



- సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.టిడిపి మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 29న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తారని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.టిడిపి జెండాను ఎగరవేసి సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.కోడూరు మండలంలోని రాఘవరాజు పురం, ఓబులవారిపల్లి, సూరప రాజు పల్లి, ముక్కా వారి పల్లి, మంగంపేట, అనంతరాజుపేట తదితర గ్రామాల్లో ఈ వేడుకలు జరిగాయి. ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగరవేయడం ద్వారా కార్యకర్తలు తమ నిబద్ధతను చాటుకున్నారని ఆమె అన్నారు. పార్టీ యొక్క సేవలను చేసిన కృషిని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని, రాష్ట్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఈ వేడుకలు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాయని ఆమె పేర్కొన్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత 43 ఏళ్లుగా ప్రజల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవం పార్టీ బలాన్ని ఐక్యతను మరోసారి నిరూపించిందని ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పార్టీ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దుద్యాల అనితా దీప్తి, మైనారిటీ నాయకులు సయ్యద్ జిక్రియ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు

# సామాజిక విప్లవానికి నాందిగా నిలిచిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుజాతిఆత్మ గౌరవాన్ని, ప్రతిష్టను పెంచడం,తెలుగు ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, పేద బడుగు బలహీన వర్గాలలో జీవన రేఖలు వికసింప చేయటం, వంటి అంశాలతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిందని, పేదల కష్టాలను దూరం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే పుట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అంటూ, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కొనియాడారు.1982 మార్చి 29న కుల మతాలకు అతీతంగా తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, ఇదే రోజున తెలుగు ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని అన్నారు.పాలన సంస్కరణలో కొత్త వర వడిని తెచ్చి అభివృద్ధి దార్శనికుడిగా ఆయన వేసిన అడుగు సంక్షేమ రాజ్యానికి బలమైన పునాదులుగా పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచాయని తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించి తిరుగులేని శక్తిగా నిలిచి



ందని అన్నారు.మదరాశి పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారని, పేదల కోసం ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు కూడు, గూడు, గుడ్డ దేశ రాజకీయాల్లో ఒక ప్రామాణికంగా, దిక్సూచిగా మారాయని,అదే చంద్రబాబు నాయుడు, లోకేష్ ఎదురైన ఎన్నో సవాళ్లను, ప్రతికూల పరిస్థితులను తట్టుకొని మనుగడసాగించి ఆ వెలుగును విశ్వవ్యాప్తంగా చేసి మసకబారకుండా కోటి మంది సభ్యత్వాలతో దేశంలోని అతిపెద్ద పార్టీగా మరింత వన్నె తెచ్చారని సోషల్ మీడియా వేదికగా ఆయన ట్వీట్ చేశారు.

# వీరబల్లి టిడిపి కార్యాలయంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళి - మండలంలోని అన్ని గ్రామాల్లోనూ టిడిపి జెండా ఆవిష్కరణ - పాల్గొన్న నాయకులు కార్యకర్తలు



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించడం జరిగింది. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో పసుపు జెండా ఎగరవేసి పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ని ప్రధాన కూడళ్లలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కన్నుల పండుగ జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఎం. భాను గోపాల్ రాజు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాతనే బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత దక్కిందన్నారు .తెలుగుదేశం పార్టీ ద్వారానే తెలుగు ప్రజలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం జరుగుతోందని తెలియజేశారు. తెలుగు ప్రజలకు మన దేశంలోనే టిడిపి ద్వారానే గౌరవం లభిస్తోందని చెప్పారు .ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు ప్రస్తుతం లోకేష్ బాబులు తెలుగుదేశం పార్టీని విజయ ఫతాన నడిపిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై రెడ్డప్ప రెడ్డి, నాగ సుబ్బయ్య నాయుడు ,రామ్మోహన్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి, మల్లయ్య యాదవ్ ,విరామృత నాయుడు ,మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర,మహిళా కమిటీ అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ ,నరేంద్ర మాజీ సర్పంచ్ మల్లికార్జున ,భాస్కర్, తెలుగు యువత నాయకులు నేతి రమేష్ బాబు,సాయి రాజు, రమణ నాయుడు, రామకృష్ణంరాజు, నాగప్ప నాయుడు, జనమేజయుడు ,పవన్ కళ్యాణ్ ,వినయ్ ,వీర నాగయ్య, మణికంఠ, శ్రీనివాసులు ,రెడ్డప్ప నాయుడు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# కువైట్ జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** జనసేనపార్టీ కువైట్ ఆధ్వర్యంలో యర్రంశెట్టి హరిబాబురాయల్ అధ్యక్షతన వారి కార్యవర్గ సభ్యుల సారధ్యంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు అనుసరిస్తున్న ముస్లిం సోదరులకు చక్కటి ఇఫ్తార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యర్రం శెట్టి హరిబాబు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో జనసేన పార్టీ తరపున ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని, కుల మతాలకతీతంగా స్వార్ధ రాజకీయాలకు వ్యతిరేకంగా నెలకొల్పిన జనసేన పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తూ, అన్ని కులాలు అన్ని మతాలను గౌరవించడమే జనసేన సిద్ధాంతమని, అలాగే హిందూ, ముస్లింలు ఉగాది, రంజాన్ పండుగలను ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలియజేస్తూ వారికి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కువైట్ ముఖ్య సభ్యులు గ్రందే ప్రసాద్ రాయల్,బల్లేపల్లి శ్రీనివాస్, గంటా రమేష్ రాయల్,పార్లపల్లి వెంకీ రాయల్,దాసరి పృధ్వి రాయల్అక్కిశెట్టి రెడ్డయ్య (రాధ),సిరిశెట్టి మల్లికార్జున్ రాయల్,ధరణి ప్రదీప్ రాయల్,శెట్టిపల్లి ప్రసాద్ ,చవాకుల శేఖర్ రాయల్,దండు వేణు రాయల్ కాపు బలిజ నాయకులు, జనసేనపార్టీ నాయకులు జీలకర మురళి రాయల్ పాల్గొని ఘనంగా నిర్వహించారు.ముందుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మన తెలుగు రెండు రాష్ట్రాల ముస్లిం సోదరి సోదరులకు అందరి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మిథున్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్** : రాజంపేటపార్లమెంట్ సభ్యుడు ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, నియోజకవర్గాలలోని హిందూ ముస్లిమ్‌లకు సోదర సోదరీమణులకు ఉగాది పండుగ రంజాన్ పండుగ పురస్కరించుకుని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ సంతోషాలతో పండుగలను జరుపుకోవాలని వారు తెలిపారు.

# రాజు హైస్కూల్‌లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజు హై స్కూల్ లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది వేడుకలకు మరింత వన్నె తీసుకొచ్చారు. తొలుత విఘ్నాలు తొలగించే బొజ్జగణపయ్యకు ఉపాధ్యాయులు, విద్యార్థులు విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల సిఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి ఉగాది పర్వదినం విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల లోయర్ సెక్షన్ ఇంచార్జి హబీబ్, ప్రీప్రైమరి ఇంచార్జి గుర్రంకొండ కృష్ణవేణి, ఉపాధ్యాయులు సోని, చందన, రాజేశ్వరి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# బొంబాయి ఐఐటిలో వెలిగిన తెలుగుతేజం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బొంబాయి గడ్డ తెలుగోడి అడ్డ అని నిరూపించాడు మన తెలుగు తేజం మురికినాటి సాయి దివ్య తేజ రెడ్డి.బొంబాయి ఐఐటీలో మొదటి సంవత్సరం చదువుతున్న అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం చెన్న ముక్కపల్లి గ్రామానికి చెందిన మురికినాటి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మురికినాటి సాయిదివ్య తేజ రెడ్డి యుజీ సోషల్ సెక్రటరీ ఎన్నికలలో ఘన విజయం సాధించి తెలుగు వారి సత్తా చాటాడు. ఐఐటీ బొంబాయి చరిత్రలో మొదటిసారిగా ఒక తెలుగువాడు ఎన్నిక కావడం గర్వకారణం. ఇంతటి ఘన విజయాన్నిసాధించినసాయిదివ్య తేజ రెడ్డికి ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.



# రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం

– పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు పార్టీ అండగా ఉంటుంది – ప్రజలకిచ్చిన హామీలన్నీ తప్పక నెరవేర్చడం జరుగుతుంది – టిడిపి 43వ ఆవిర్భావ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ గత 43 ఏళ్లలో అభివృధి, సంక్షేమం, సామజిక న్యాయం తో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత 43 సంవత్సరాలు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశ, రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో తెలుగు ప్రజల గౌరవం కోసం ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించడంతో తెలుగు ప్రజలందరికీ సమాజంలో ఒక గౌరవం దక్కిందన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వరకు టిడిపి ఎన్నో మైలురాళ్లు దాటుకుంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకే కాకుండా తెలుగు ప్రజలందరికీ ఎనలేని గౌరవం కల్పించిందన్నారు. ఈరోజు టిడిపి 43 వసంతాలు పూర్తి చేసుకున్నా అదే ఉత్సాహంతో అదే బలంతో టిడిపి కార్యకర్తల సహకారంతో నిరాడ బరంగా పార్టీ అన్ని రంగాలలో విజయకేతనం ఎగురవేస్తోంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యతలిచ్చి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని భారతదేశ చరిత్రలోనే ఒక గొప్ప సీఎం గా గుర్తింపు పొందారు న్నారు. ఈ 43 సంవత్సరాలలో ఎన్నో ఆటంకాలు, వచ్చినప్పటికీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అండదండలతో ఇప్పటికీ ఎంతో బలంగా ఉందన్నారు. ఎన్నో పార్టీలు వచ్చాయి పోయాయి. ఎంతోమంది సీఎంలు అయ్యారు కానీ టిడిపి పార్టీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత మూడు పర్యాయాలు సీఎంగా ఉండి ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది. కానీ నేడు చితికి పోయిన రాష్ట్రాన్ని నాలుగవసారి సీఎంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన







హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలకు సుపరిపాలన అందించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి టిడిపి జెండాను ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేయడం జరిగింది. తెలుగుదేశంపార్టీ43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఉగాది సంబరాలు





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ముందస్తు శ్రీ విశ్వావసునామ ఉగాది పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ తెలుగు భాష ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది పండుగ విశిష్టత గురించి మాట్లాడుతూ యుగం ఆరంభమైనరోజుఉగాదిఅనిపురాణాలలో ధర్మరాజు శ్రీరామ చంద్రుడు ఉగాది పర్వదినం రోజున పట్టాభిషేకం పొందారని, అప్పటినుండే ఈ ఉగాది పండుగకు విశిష్టత కలిగి ఉందని తెలిపారు. అచ్చ తెలుగు సంస్కృతిని అనుసరించి మరియు ఖగోళ స్థితిగతులను బట్టి వసంత ఋతువులో ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపు కోవడం శాస్త్రీయమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తెలుగు పద్యాలను పాడి, సులభమైన రీతిలో భావాలను తెలియజేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సరికొత్త జీవితానికి నాంది ఉగాది అని, రుతు–మాస పక్షాలకు సంబంధించిన పండుగగా దీనిని గుర్తించి జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పండుగ రోజున ఆరు రుచులతో చేసే ఉగాది పచ్చడి దివ్య ఔషధమని, కాలగమనంలో ఎన్ని మార్పులు వచ్చినా, జీవితం ఎంత బిజీ అయినా, ఈ అచ్చ తెలుగు పండుగను జరుపు కోవడం మనందరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రామచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విశ్వం కళాశాల ఎంబీఏ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు

– 13 మంది విద్యార్థులకు ఉద్యోగాలు







**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం బెంగుళూరుకు చెందిన కో–స్టాఫ్ గ్లోబల్ తో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. మొదటి గా హెచ్ఆర్ సుదర్శన్,మేనేజర్ ప్రభాకర్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు. తరువాత విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రౌండ్ నిర్వహించి 37 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 29మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, చివరిగా హెచ్ఆర్ నిర్వహించి 13 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికయిన విద్యార్థులు హెచ్ఆర్ ఐటీ రిక్రూటరుగా పనిచేయాల్సి ఉంటుందని వారికి సంవత్సరానికి మూడు లక్షల వరకు జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కో–స్టాఫ్ గ్లోబల్‌మేనేజర్‌ప్రభాకర్, హెచ్ఆర్ సుదర్శన్, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పుల్లంపేట మండలంలో ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌ముక్కారూపానంద రెడ్డి, వారి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్లంపేట మండలంలో అన్ని పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి, పల్లె, పల్లెలో ఘన స్వాగతం పలికించుకుని, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ, కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఏర్పడినటువంటి పార్టీ, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ వైపుగా అడుగులు వేస్తున్నారని, ప్రజలకు అందరికీ, ఉచిత ఇసుక, ఉచిత గ్యాస్ సిలిండర్లు, వృద్ధా పింఛన్ 4,000 రూపాయలకు పెంపు,త్వరలోనే రైతన్నకు భరోసా,తల్లి దీవెన, ఇలాంటి చాలా పథకాలు దగ్గర్లోనే అమలు చేయాలని చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, అలాగే ఎన్నడూ లేని విధంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు జరిగాయని, అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు ఎంతోమందికి ఎన్నడు లేని విధంగా ఆర్థిక సహాయం తెలియజేశారు. ముఖ్యంగా పుల్లంపేట మండలం అభివృద్ధికి నేను ఎక్కువ కృషి చేస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ జగదీశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, పోలూరు కృష్ణమ నాయుడు, కేశినేని నారాయణ నాయుడు, లింగుట్ల వెంకటరమణ నాయుడు, విజయ



కుమార్ చౌదరి, సింగం ఆదినారాయణ రెడ్డి,భీము శేఖర్ రెడ్డి,వెంకటసుబ్బయ్యయాదవ్,కేతురంగారెడ్డి, పుల్లారెడ్డి పల్లి సురేష్, తిప్పాయపల్లి కృష్ణారెడ్డి, మారోతు మల్లి, పీరాపుశంకర్‌రెడ్డి,పోలి రామచంద్ర రెడ్డి, జి.కే సుబ్బారెడ్డి, నరసాపురంసుబ్బన్న,పోలు ప్రేమ కుమార్, గణపతిరాజు, అణపాల చంద్ర, సీతారాంపేట రమ ణ య్య, నరేంద్ర, దండ్లోపల్లిగురుమూర్తి,కొత్తపేటశివయ్య,రాజారెడ్డి, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీ నాయుడు,సాదువారిపల్లినాగేశ్వరరావు,కావుటూరి సుదర్శన్,పుల్లారెడ్డిపల్లెసురేష్,కర్ణం రాజా, ఓలేటివెంకటాద్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నందలూరు మేజర్‌న్యూస్ :** నందలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మాజీ రీజినల్ ఆర్. టి. సి చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు హాజరై పార్టీ జెండా లాగి కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ మన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు , ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు తోడుగా ఉండి వారి లోటు, పాట్ల పై అవగాహన కల్గిన వారు అని, అటువంటి నాయకులు మనకు ఉండడం గొప్ప విషయం అని అన్నారు. పార్టీ లో ప్రతి ఒక్కరి కి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, రాష్ట్ర బి. సి. సాధికార ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు, రాష్ట్ర టి.యన్. ఎస్. ఎఫ్. ప్రధాన కార్యదర్శి రేపూరు వేణు గోపాల్, క్లస్టర్ ఇన్చార్జి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ల సుబ్బరాయుడు, నందలూరుపంచాయతీసర్పంచ్ మొదపోతుల సుభాషిణి రాము, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్,పల్లె సుబ్రమణ్యం, గంధం గంగాధర్, గంటగోపాలకృష్ణ, నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీలేరు మార్కెట్ కమిటీ 12వ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న శ్రీపురం రామ్మూర్తి



**పీలేరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం కేంద్రమైన పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 12వ ఛైర్మన్ రాష్ట్ర బీసీ సాధికారిక కమిటీ కార్యదర్శి శ్రీపురం రామ్మూర్తి త్వరలో బాధ్యతలు చేపట్ట నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1975లో వ్యవసాయ కమిటీలను ఏర్పాటు చేసింది ఇందులో భాగంగా పీలేరు లో కూడా మార్కెట్ కమిటీని ఏర్పాటు చేసింది. చెర్లపల్లి రెడ్డిపరెడ్డి మొట్ట మొదటి చైర్మన్ కాగా ఆ తరువాత మొగల్ సద్దర్ అలీ బేగ్,ఎన్ కొండారెడ్డి, చల్లా ప్రసాద్ రెడ్డి, బుడిగిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లయ్య నాయుడు, ఏన్ రవీంద్రనాథ్ రెడ్డి, ఏన్ రఘురామిరెడ్డి , విసి హరినాథ్ రెడ్డి, కడప గిరిధర్ రెడ్డి, చంద్రగిరి ఎల్లయ్య, ప్రస్తుతం శ్రీపురం రామ్మూర్తి ఇది ఇలా ఉండగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు పార్టీలో ఉంటూ అనేక పార్టీ కార్యక్రమాలలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల వారికి తన పరిధిలో సేవలు అందిస్తున్నాడు. ఇతని సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,రాష్ట్రస్థాయిలో బీసీ విభాగం లోకార్యదర్శిపదవిఇచ్చారు.పీలేరు శాసన సభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో రామ్మూర్తి 12వ మార్కెట్ చైర్మన్‌గా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

## విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** గృహ విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసులకు అడిషనల్ లోడ్ కలిగి ఉన్న ఎడల వాటిని క్రమబద్ధీకరించుకొనుటకు రాయితీతోకూడిన అవకాశం కల్పించారు. విద్యుత్ సంస్థ వారు వినియోగదారులు వినియోగిస్తున్న అదనపు లోడ్ ను క్రమబద్ధీకరించుకున్న ఎడల వారు చెల్లించవలసిన డెవలప్మెంట్ చార్జెస్ ను ఒకసారిగాచెల్లించిన యెడల చెల్లించవలసిన మొత్తంలో 50 శాతం రాయితీగా పొందవచ్చని అన్నమయ్య జిల్లా రాయచోటి పర్యవేక్షణాధికారి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం 01.03.2025 నుండి 30.06.2025వరకుఉంటుందని తెలిపారు. అలాగే అన్నమయ్య జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడం 30.03.2025.31.03.2025 వ తేదీలలో కూడా విద్యుత్‌బిల్లులుచెల్లించుటకు విద్యుత్ సంస్థకు సంబంధించిన అన్ని కలెక్షన్స్ సెంటర్స్‌లో బిల్లులు చెల్లించుటకు అవకాశం కల్పించడం అయినది.కావునఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కో వాల్సిందిగా ఆయన తెలిపారు.

## తంబళ్లపల్లి టిడిపిలో కొనసాగుతున్న గ్రూపు రాజకీయాలు

– పార్టీ ఆవిర్భావ దినోత్సవాన బహిర్గతమైన వర్గవిభేదాలు





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఎన్నడూ లేని విధంగా బి.కొత్తకోట పట్టణంలో టిడిపి స్వారక దిమ్మెలు రెండుగా ఏర్పాటు చేసుకున్నారు.దీంతో తంబళ్లపల్లి టిడిపిలో మరోసారి వర్గ వివాదాలు బహిర్గతమయ్యాయి.శనివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ వర్గం బి.కొత్తకోట పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఒక స్మారక దిమ్మెని మరమ్మతులు చేపించి జెండాని ఆవిష్కరించారు.అలాగే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి వర్గం ఎన్నో ఏళ్లుగా ఉన్న పాత స్వారక దిమ్మెకి ఒక అడుగు దూరంలో పక్కనే మరొకటి స్మారక దిమ్మెని ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ చేశారు.ఇదంతా గమనిస్తున్న ప్రజలు మరొకసారి గ్రూప్ రాజకీయాలపై చర్చించుకుంటున్నారు.ఇలా అయితే పార్టీ భ్రష్టుపట్టినట్లేనని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఇప్పుడు బి.కొత్తకోట పట్టణంలో జి.శంకర్ వర్సెస్ జయచంద్రారెడ్డి గ్రూపు లుగా విడిపోయి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు.దీంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఇకనైనా పార్టీ అధిష్టానం తంబళ్లపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి నియోజవర్గం అభివృద్ధికి పాటుపడే వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించాలని సీనియర్ టిడిపి నాయకులు కోరుకుంటున్నారు. ఈ రెండు గ్రూపులో మధ్య అధికారులతో పాటు పోలీసులు కూడా సతమతమవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.సీఐ జీవన్ గంగానాథ్ బాబు పర్యవేక్షించి ఇరువురి గ్రూపుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించి ఎవరి జెండా వారు ఆవిష్కరణ చేసుకొని గొడవలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకున్నారు.

## ఒకేసారి ఉగాది,రంజాన్ రావడం చరిత్రలో అపూర్వ ఘట్టం

– ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని నాగూర్ వలి ఆకాంక్ష



**మదనపల్లెటౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నందు మూడు పండుగలు ఒకేసారి రావడం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు ఎన్.నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) తెలిపారు.నేడు అనగా శనివారం 29వ తేదీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి శ్రేణులు అట్టహాసంగా జరుపుకున్నాయని నాయకులకు ,కార్యకర్తలకు ఇవే నా శుభాకాంక్షలు అన్నారు.30వ తేదీ (ఆదివారం) ఉగాది పర్వదినం,31వ తేదీ (సోమవారం) పవిత్ర రంజాన్ పర్వదినం రావడం అపూర్వ ఘట్టమన్నారు.ముందుగా అందరికీ ఉగాది,రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సోదరులకు ఉగాది తొలి పర్వదిన మని, ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం పవిత్రమైందన్నారు. హిందూ,ముస్లింలందరూ ఐకమత్యంతో ఈ పర్వదినాలను జరుపుకొని మతసామరస్యాన్ని చాటిచెప్పాలన్నారు.పాడిపంటలు సమృద్ధిగాపండాలని,వ్యాపారాలు చక్కగా జరిగి ప్రజల జీవితాల్లోకొత్తకాంతులురావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాలన లోనియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి,ప్రజలు ఆనందంగాజీవించాలని కోరుకున్నారు.

## ఉగాది,రంజాన్ పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

– శుభాకాంక్షలు తెలిపిన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లెటౌన్,మేజర్‌న్యూస్ :** మత సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకోవాలని,ఒకేసారి రెండు పెద్ద పండుగలు రావడం గొప్ప విషయమని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉగాది,రంజాన్ పండుగలను నిర్వహించాలని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరాది అయినఉగాది,నెలరోజుల పాటు ఎంతో పవిత్రంగా ఉప వాస దీక్షలు ఆచరించి జరు పుకునే రంజాన్,ప్రపంచానికి ఆదర్శవంతమైన జీవన విధానాన్ని అందించిన సీతారాముల పండుగ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మత సంప్రదాయాలను గౌరవిస్తూ శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో భక్తి భావంతో ఉగాది, రంజాన్,శ్రీరామనవమిలను జరుపుకోవాలని కోరారు.మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాల ప్రజల సహకారంతో అధికారులు దేవాలయాలు, మసీదులు,ఈద్గాలు వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు,పూజలు జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలంతా ఉగాది,రంజాన్ శ్రీరామనవమి పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.వరుసగా పండుగలు వస్తున్న నేపథ్యంలో నిరంతర నీటి సరఫరా,విద్యుత్ సరఫరా,ట్రాఫిక్ నియంత్రణపై ప్రభుత్వ అధికారులు,పోలీసులు చర్యలు చేపట్టాలని కోరారు.

## మదనపల్లి వాసి జి.చంద్రబాబు నాయుడుని వరించిన అంతర్జాతీయ పదవి

– ఐహెచ్ఆర్పీసీ ఇండియా సౌత్ జోన్ జనరల్ సెక్రటరీగా ఎంపిక



**మదనపల్లెటౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన జి.చంద్రబాబు నాయుడుకి అంతర్జాతీయ పదవి వరించింది.అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ ఇండియా సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం జి.చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికి వారి హక్కులు అనుభవించే స్వేచ్ఛ ఉందన్నారు. మానవ హక్కులను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.అంతేకాకుండా సంస్థ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.తనను ఇండియా సౌత్ జోన్ జనరల్ సెక్రెటరీగా ఎంపిక చేసినందుకు మానవ హక్కుల అధ్యక్షుడు ముజాహిద్ మరియు కంకణాల పెంచలి నాయుడులకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. ఇందుకు సహకరించిన స్నేహితులు,శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నా నన్నారు.ఈ సందర్భంగా జి.చంద్రబాబు నాయుడుకి పట్టణంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# మంచి జరగాలి అంటే పసుపు జెండా ఎగరాలి

ఘనంగా టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - ఎన్టీఆర్‌కి ఘనంగా మండల టీడీపీ నేతల ఘన నివాళి





**సిద్ధవటం,మేజర్‌న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాల లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు( దశ) అన్నారు ప్రతి సంవత్సరం మార్చి 29వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు శనివారం ఉదయం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామం నందు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు నివాసం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి భారీ కేక్ కట్ చేసి స్వీట్ పంచుకొని సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు అలాగే 18 గ్రామ పంచాయతీలలో తెలుగుదేశం జెండా ఎగరేసి ప్రజలు సంబరాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశ దిశల చాటడం కోసం రాజకీయపార్టీ ని స్థాపించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో రాజకీయ సునామీ సృష్టించి ప్రభుత్వం లోకి వచ్చి పేదవాడికి పట్టెడన్నం, కూడు, గూడు, గుడ్డ సమకూర్చే విధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అటు అభివృద్ధి కార్యక్రమాలను ఇటు సంక్షేమ కార్యక్రమాలను కల్పిస్తూ ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలలోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు కొనియాడే విధంగా ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ఇంటి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకొని నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నారని, అందుకు ప్రతీ ఒక్కరూ అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు , ఉపసర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, మల్లు సంజీవరెడ్డి, జవహర్ భాష, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గజ్జల బాలిరెడ్డి, ఒగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు, డాక్టర్ వీరభద్రుడు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు, సామా శ్రీనివాసులు, బొడిచర్ల శీను, మండల బీసీ నాయకులు, గాలి సుబ్బయ్య యాదవ్, రమణ యాదవ్, కృష్ణ యాదవ్, వీరనాల రామచంద్ర, మహేష్ రెడ్డి, కడపయపల్లె ప్రసాద్ నాయుడు, సిరిగిరెడ్డి శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి, పుత్త విజయ్, మురళి, హరి, భాష, గ్రామ కమిటీ అధ్యక్షుడు, చంద్రశేఖర్ రెడ్డి, నల్లగొండ వెంకట్రామయ్య నాయుడు,భాకరాపేటయూత్, శ్రీకాంత్ నాయుడు, కాడే రెడ్డియ్య నాయుడు, దశరథ్ రామానాయుడు, చరణ్ నాయుడు, నరేంద్ర భూపతి నాయుడు, నరేష్ నాయుడు, భాస్కర్ నాయుడు (టైలర్ ) తదితరులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వీరాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టమోటో మార్కెట్ వద్ద టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా - తెదేపా నాయకులచే పెద్దఎత్తున అన్నదానం





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మదనపల్లి టమోటా మార్కెట్ యార్డ్ వద్ద శనివారం ఘనంగా జరుపుకున్నారు.టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ,కే.వి.నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి తెలుగు ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ దేనన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఏకచత్రాధిపత్యం కొనసాగుతున్న రోజుల్లో పార్టీని ఏర్పాటు చేసిన కేవలం 9 నెలల్లోనే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి అత్యధిక మెజార్టీతో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కొనియాడారు.స్వర్గీయ ఎన్టీఆర్ పాలన దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమని,అదే స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తున్నారని కొనియాడారు.రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.అనంతరం ప్రజలు టిడిపి కార్యకర్తలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.టిడిపినాయకులు బాలమాలిశేఖర్,రామిశెట్టికేశవ,సురేష్ పాల్గొన్నారు.

# నేడే బలిజపల్లి గంగమ్మ జాతరకు అంకురార్పణ

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్** : రాజంపేట పట్టణ మండల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రాజంపేట బలిజపల్లి గంగమ్మ జాతరకు ఎట్టకేలకు నేడు ఆదివారం ఘనంగా కమిటీ నిర్వాహకులు అంకురార్పణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉగాది పండుగ రోజు ఆదివారం సాయంత్రం 6 గంటల పైన గంగమ్మ తల్లి జాతరకు అంకురార్పణ, పోతుకు దండ వేసి పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం ఏఎస్పీ మనోజ్ రామ్ నాథ్ హెగ్డే బలిజపల్లి గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ఏఎస్పి పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై పట్టణ సీఐ రాజా, ఎస్ఐ ప్రసాద్ రెడ్డి లకు పలు సూచనలు చేశారు. బలిజపల్లి గంగమ్మ తల్లి జాతర నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి జాతర అంకురార్పణ కార్యక్రమాన్ని జాతరను నిర్వహకులు అయినటువంటి బోనం కుటుంబం, గుగ్గిళ్ళ కుటుంబం ఇద్దరు కుటుంబాలు గుగ్గిళ్ళ సుబ్బరాయుడు కుటుంబం, గుగ్గిళ్ళ వెంకట రమణయ్య కుటుంబం, సంజీవపురం కుటుంబం కలిసి మెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు తావు లేకుండా జాతరను ఘనంగా నిర్వహించాలన్నారు. ఎవరైనా ప్రశాంత వాతావరణ కి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇది ఇలా ఉండగా అంకురార్పణ కార్యక్రమం అనంతరం వచ్చే గురువారం మూడవ తేదీన బలిజపల్లి గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరగనుంది. ఈ జాతరకు చుట్టుపక్కల మండలం నుంచి కాక ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి నేపథ్యంలో పోలీసులు పకడ్బందీ చర్యలు, పోలీసు గస్తీ అధికంగా చేపట్టడం ఎంతైనా అవసరం ఉంది.



# మహనీయుని మహోన్నత ఆశయమే టీడీపీ

తంబళ్లపల్లి సమన్వయకర్త మల్లికార్జున్ నాయుడు



**కురబలకోట, మేజర్‌న్యూస్** : స్వర్గీయ మహనీయుడు డా.పద్మభూషణ్ ఎన్.టి రామారావు మహోన్నత ఆశయమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి కారణమని తంబళ్లపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మల్లికార్జున్ నాయుడు అన్నారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ముడివేడులో జండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన ప్రజలకోసం ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అప్పటినుండి 42 వసంతాలు పూర్తి చేసుకున్న పార్టీ దిన దిన అభివృరుద్ది చెందిందన్నారు.పేదలు,బీసీలు,అణగారిన వర్గాలకోసం ఎంతో కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశమేనని కొనియాడారు.మండల కన్వీనర్ వై జి సురేంద్ర మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు స్వర్గీయ ఎన్.టి రామారావు గారేనని అన్నారు.ఆయన స్థాపించిన పార్టీ పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో వై జి రమణ,యువనాయకులు అయూబ్ బాషా,ఆబీబ్,మోహన్ రెడ్డి తోపాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయక్తులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్** : విశ్వావసు నామ సంవత్సర నూతన తెలుగు సంవత్సర ఉగాది, ముందస్తు వేడుకలు,సిద్దవటం మండలం, మాధవరం - 1 లోని పార్వతీపురం ఎస్.పి. బి.వి.డి సభ హై స్కూల్, కర స్పాండంట్ శ్రీ ఎం. డి. మధుసూదన ఆధ్వర్యం లో గొప్పగా ముందస్తు ఉగాది సంబరాలు ముగ్గుల పోటీలతో పాఠశాల విద్యార్థులు కు మరియు గ్రామ ప్రజలుకు జరిగాయి ఈపోటిలు, పాల్గొన్నవారి అందరికి బహుమతులు, మరియు ఫస్ట్ ప్రైజ్ పాఠశాల పూర్వ విద్యార్థి చీరాల సుబ్బారాయుడు పట్టు చీరెను బహుమతిగా ఇచ్చారు మిగిలిన ద్వితీయ, తృతీయ, కాన్సాలోషన్ ప్రైజ్ లు పాఠశాల కారాస్పాండంట్ ఎం. డి మధు గారే అందించారు, ఈకారక్రమంలో న్యాయ నిరనేతలుగా ఏపీజీబీ మేనేజర్ శ్రీమతి శ్రీవాని, శ్రీ నలంద స్కూల్ కారాస్పాండంట్ బి. వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలుగుసంవత్సరంగురించి యు. పి. రాయుడు, పంచాంగ శ్రావణం గురించి తెలుగు టీచర్ పోలీరెడ్డి అందరికి చదివి వినిపించారు,పాఠశాల విద్యార్థులు, అందరూ తెలుగు సంప్రదాయంలో పంచకట్టు, విద్యార్థినిలు చీరల కట్టులతో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎం.డి. ప్రసాద్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన డిఆర్ఓ, ఇన్చార్జి తహసిల్దార్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డినిశనివారం రాయ చోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయ చోటి ఇన్చార్జి తహసిల్దార్ నరసింహకుమార్ లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి భూసమస్యలపైపలుఅంశాల గురించి డిఆర్ఓ మధుసూదన్ రావు, ఇన్చార్జి తహసిల్దార్‌లతో చర్చించారు.



# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు కే సాధ్యం


♦ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు ♦ శాశ్వత భూ సమస్య పరిష్కారానికి కృషి
♦ మంచినీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు ♦ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**గాలివీడు, మేజర్‌న్యూస్ :** గాలివీడు అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకే సాధ్యమని ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అని రంగాలలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రవాణా, క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలో సిమెంట్ రోడ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక టిడిపి నాయకుడు శ్రీనివాసులు రెడ్డి స్వగృహంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ప్రజలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని వీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాయచోటి నియోజకవర్గం లో శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామని ప్రస్తుతం నెలకొన్న మంచినీటి ఎద్దడిని నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో 200కు పైన బోర్లు వేసి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. గాలివీడు మండలంలో ఫస్ట్ విడతలో మూడు కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశామని ప్రస్తుతం మరో కోటి రూపాయలకు పైన సిసి రోడ్లు మంజూరయ్యాయని వీటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలో 24 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ ఐసీయూ బెడ్ల మంజూరు అయ్యాయని తద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు క్రిటికల్ కేర్ యూనిట్లు మంజూరు అయితే అందులో రాయచోటికి ఒకటి మంజూరు కావడం సంతోషకరమైన విషయమని ఇందుకు కారణమైన ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, సర్పంచ్ పార్థసారధి రెడ్డి,మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, శ్రీనివాసరాజు భద్రపనాయుడు, రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు, స్థానిక టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మయ్య, శివప్ప నాయుడు, ప్రభాకర్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, గీదరధర్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


# 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో పంతగాని నరసింహ ప్రసాద్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** కోడూరు మండలంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంతగాని విలేకరులతో మాట్లాడుతూ పేదల కోసం,మహిళల కోసం, రైతుల కోసం స్థాపించినదే తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. సకల జాతులకు ఒకే న్యాయం జరిగే విధంగా నందమూరి తారక రామారావు కృషిచేసి పార్టీని స్థాపించినట్లు ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు విశేషంగా కృషిచేసి ఆయన బాటలోనే ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్విరా వంగా పనిచేసి రాష్ట్రంలోనే అత్యున్నత పథకాల రథసారధిగా నారా చంద్రబాబు నాయుడు కొనియాడ పడుతున్నారని అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా నారా చంద్రబాబు నాయుడు విజన్ అన్ని వర్గాల వారు పొగుడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో చక్కటి పరిపాలనాధ్యక్షుడిగా పని చేస్తున్నారని అన్నారు. దేశంలో తెలుగుదేశం పార్టీకి ఉన్నంత పేరు ప్రఖ్యాతలు ఏ పార్టీకి లేవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్, నాయుడు, మందపాటి శంకరయ్య, హరి, మస్తాన్, సుబ్బరాయుడు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి నందమూరి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం రైల్వే కోడూరు అటవీ శాఖ అధికారి శ్యాంసుందర్ ను పరామర్శించి, ఆయనను శాలువాతో సన్మానించి విధుల పట్ల మీరు నీతికి నిజాయితీకి నిదర్శనమని శ్యాంసుందర్ ను కొనియాడారు. దళిత అధికారులను కాపాడుకునే శక్తి తమ వద్ద ఉందని ఆయన అటవీ శాఖ అధికారి శ్యాంసుందర్ ను ప్రశంసించారు.

# షడ్రుతువులు షడ్రుచుల సమాహారం ఉగాది

– సకల శుభాలకు నాంది ఉగాది – శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సకల శుభాలకు నాంది ఉగాది అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. షడ్రుతువులు షడ్రుచుల సమాహారం ఉగాది అని తెలిపారు. చారిత్రక ప్రకారం బ్రహ్మ దేవుడు సృష్టిని ప్రారంభించినదీ, శాలివాహన శకం ప్రారంభమైనదీ, శ్రీ మహావిష్ణువు మత్స్యావతరాన్ని ధరించినదీ, శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగినదీ, ధర్మరాజు కిరీట ధారణ చేసినదీ ఉగాది రోజుననేనని పురాణాలు చెప్పు చున్నాయన్నారు.తీపి, చేదు కలగలిపినదే జీవితం అని కష్టం, సుఖం ఉంటేనే నిజమైన జీవితమని,ఆ జీవితంలో ఆనందోత్సాహాలని పూయించేందుకు వచ్చేదే ఉగాది అని అన్నారు.జీవితం అంటే సకల అనుభూతుల మిశ్రమమని, స్థిత ప్రజ్ఞత అలవరచు కోవడమే వివేకి లక్షణమని, అదే ఉగాది సందేశ మన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా , సంతోషాలతో పండుగ జరు పుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ విశ్వాస వసు నామ సంవత్సరంలో ప్రజ లందరూ సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, సిరి సంపదలతో, విజయాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# బండాత్మకూరు సుదర్శన శర్మకు ఉగాది పురస్కారం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ సంధ్యా వందనం పత్రికా సంపాదకులు బండాత్మకూరు సుదర్శన శర్మకు చెప్పు సీనియర్ జర్నలిస్టు సంధ్యా వందనం పత్తిక సంపాదకులు బండా త్మకూరు సుదర్శన శర్మకు విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయం నందు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ పద్మ భూషణ్ జాషువా గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ నందు 37వ వార్షికోత్సవం మరియు శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా బండా త్మకూరు సుదర్శన ఉగాది పురస్కారంతో సన్మానించినట్లు సుదర్శన్ శర్మ విలేకరులతో తెలిపారు .ఈ సందర్భంగా రంగిశెట్టి రమేష్ డాక్టర్ డాక్టర్ రంగిశెట్టి రమేష్ ఎంత కనికని ఈ సందర్భంగా రంగిశెట్టి రమేష్ డాక్టర్ గౌరవ అధ్యక్షులు గడ్డం విజయరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సుదర్శన్ శర్మ తెలిపారు. అనంతరం తనకు అరుదైన గౌరవ పురస్కారాన్ని అందజేసినందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు శర్మ పేర్కొన్నారు.

# రాజంపేటలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం మరియు మండల ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊటుకూరులో గ్రామ టిడిపి నాయకులు టిడిపి జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తిచేసుకుని 43 వ సంవత్సరంలో అడుగు పెట్టిందని వారు పేర్కొన్నారు. అనంతరం జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు గ్రామ మండల ఉపాధ్యక్షులు రాయపరాజు సతీష్ కుమార్ రాజు, ఎం ఎల్ నారాయణ, సాంబారు లక్ష్మీనారాయణ, వేల్పుల బాల, గణేష్, శివ, తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజంపేట పట్టణంలోని ఆర్ఎస్ రోడ్ లో గల టిడిపి కార్యాలయంలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల రమణ, అడ్వకేట్ లక్ష్మీనారాయణ, మేక నరసింహులు, ఉద్దండపు సుధాకర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కొలిమి వీధిలో ఐదవ వార్డు స్కూల్ వద్ద టీడీపీ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి అడపాల శ్రీనివాసులు, బూతు కన్వీనర్లు ఓదేటి హరి ప్రసాద్, సిరిశెట్టి చలపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు, కొండిపాటి ప్రభాకర్ , తిరుపతి వజ్రం నరసింహ, తాళ్లపాక వెంకటరత్నమాచారి, కీర్తిపాటి వాసుదేవా రాజు, ఓదేటి నాగరాజు, తోట ప్రభాకర్, సిరిసెట్టి శివయ్య, చలువది రంగ ప్రసాద్, యుగంధర్, షేక్ బాషా, ప్రతాప్, శివ , పవన్, ప్రసన్న పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్లు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్,అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వు మేరకు శనివారం వాహనదారులకు సీఐ జీవన్ గంగానాథ్ బాబు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలునడపడంచాలాప్రమాదకరం.ఇది మీ జీవితానికే కాకుండా ఇతరుల జీవితాలకుకూడాప్రమాదకరమని,మద్యంసేవించిడ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధంమని మీకు జరిమానా విధించవచ్చు మరియు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావచ్చు ప్రమా దం జరిగితే మీకు తీవ్రమైన గాయాలు కావచ్చు లేదా మరణం సంభ వించవచ్చున న్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని,ట్రాఫిక్‌రూల్స్ పాటించండి. ఓవర్ లోడ్‌వేసుకొని ఆటోనడపడంచట్టవిరుద్ధమని ఆయన సూచించారు. నిబం ధనలకువిరుద్ధంగాఎవరైనావ్యవహరిస్తేవారికిజరిమానాలువిధిస్తామని తెలిపారు.



## "తంబళ్లపల్లెలో జయ చంద్రారెడ్డి నాయకత్వానికి జేజేలు"

"ఆరు మండలాలలో ఊరువాడ పార్టీ ఆవిర్భావ సంబరాలు"ప్రత్యర్థుల కుట్ర భగ్నం"



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో గత వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీకి అండదండలేక ఏ కార్యక్రమం జరిగిన వేళ్ళ మీద లెక్కపెట్టే స్థాయిలో కార్యకర్తలు హాజరై వైకాపా దౌర్జ న్యాలు, అక్రమ కేసులకు వెరసి భయం గుప్పెట్లో గడిపేవారు. గత సార్వత్రిక ఎన్ని కల ముందు టిడిపి అధిష్టానం తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జిగా దాసరిపల్లి జయ చంద్రారెడ్డిని నియమిం చడంతో తెలుగుదేశం పార్టీకి జవసత్వాలు నింపుకొని గత వైకాపా నాయకుని 50 వేల మెజారిటీ ని తగ్గించి తంబళ్లపల్లె నియో జకవర్గంలో తెలుగుదేశం పార్టీకి జయచంద్ర రెడ్డి తిరుగులేని శక్తిగా వైకాపా నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి మరోవైపు స్వంత పార్టీలో కుట్ర దారులకు ఎదిరించి పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడ్డాడు. నేడు నియోజకవర్గంలో ఏ పార్టీ కార్యక్రమం జరిగిన టిడిపి శ్రేణులు భయం వీడి పెద్ద ఎత్తున తరలి రావడం జయ చంద్రారెడ్డి నాయకత్వానికి నిదర్శనం. ఎన్నికల్లో ఓటమిపాలైనా నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారానికి పరుగులు పెడుతున్నాడు. ఎన్నికల నాటినుండి ఎంతోమంది ఆటంకాలు సృష్టించినా వెరవక అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా తంబళ్లపల్లె నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం జిల్లా స్థాయి మంత్రులు, రాష్ట్రస్థాయిలో అధినేత చంద్రబాబు, ఢిల్లీ స్థాయిలో కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి తంబళ్లపల్లె అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్నాడు. ఔకాయలున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు చందాన దాసరపల్లి జయచంద్ర రెడ్డి ప్రజల కోసం పిలిస్తే పలికే నాయకుడిగా నిరంతరం జనాల శ్రేయస్సు కోసం పాటు పడుతుంటే ఆయన ప్రాభవం తగ్గించడానికి ప్రత్యర్థులుచేస్తున్నకుట్రలతో జయ చంద్రారెడ్డికి జనాలలో రెట్టింపు మద్దతు లభిస్తోంది. ఔఊరు వాడ నుండి కదిలి వచ్చిన టిడిపి శ్రేణులు. శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాలలతో పాటు ప్రతి పంచాయతీలో ఎన్నడూ లేని విధంగాటిడిపిఆవిర్భావదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి కార్యకర్తలు మొలకల చెరువు చేరుకుని తమ అధినేత జయచంద్ర రెడ్డికి మద్దతు పలకడం విశేషం.

## బైక్ అదుపుతప్పి ఇరువురికి తీవ్ర గాయాలు



**రామాపురం మేజర్ న్యూస్:** కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం , నీలకంఠ రావు పేట గ్రామం. శివాలయం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ అదుపు తప్పి ఆవుల ఇరగం రెడ్డి మరో బాలికకు తీవ్రగాయలైనట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. గాలివీడు మండలం నూలివీడుకు చెందిన ఆవుల ఇరగం రెడ్డి మరో బాలిక కడపలో చదువుకుంటూ సెలవులు కారణంగా వారు ఇరువురు బైక్ పై ఇంటికి వస్తూ ఉండగా మార్గమధ్యలోకి శివాలయం వద్ద రాగానే ముందువైపున కడప నుండి రాయచోటి వైపుకు వస్తున్న ఆర్టీసీ బస్సు నెంబర్ AP04 Z 0233 బస్సు ప్రయాణికుల కొరకు నిలుపుటకు ప్రయత్నం చేయుచుండగా బస్సు వెనక వైపున వస్తున్న మోటర్ సైకిల్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి బస్సును గుద్దగా మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డుపై పడ్డారు. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

## నిరాశపడ్డ పెన్షన్ దారులు

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులు నిరాశపడ్డారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒకటవ తేదీ సెలవు వస్తే ఆ ముందు రోజే సచివాల సిబ్బంది ద్వారా ఉదయం 7 గంటల నుండి పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆదివారం ఉగాది సోమవారం రంజాన్ పండుగలు ఉన్నాయి. ఇవి హిందూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన ప్రధానమైన పండుగలు శనివారమే పెన్షన్లు పంపిణీ చేస్తారని పండుగలకు కావలసిన నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసి సంతోషంగా గడపాలని భావించారు. అయితే శనివారం బ్యాంకులలో డబ్బు డ్రా చేసుకొని ఒకటవ తేదీ నుండి పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలియడంతో పెన్షన్ దారులు నిరాశ పడ్డారు.

## దేశరాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ చరిత్ర అద్వితీయం

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఉద్ఘాటన





**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ చరిత్ర అద్వితీయమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ ఉద్ఘాటించారు.శనివారం టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిమ్మనపల్లి మండల కేంద్రం మరియు ఎగువమాచిరెడ్డిగారి పల్లెల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి అట్టహాసంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఆర్.జె.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గమంతా టిడిపి శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునా న్నయన్నారు.తెలుగు వారి ఆత్మగౌరవం పేరిట నందమూరి తారక రామారావు సర్దార్ పాపారాయుడు సినిమా షూటింగ్ సమయంలో ఊటీలో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారన్నారు.1982 మార్చి 29న పార్టీ ఏర్పాటు చేసి కేవలం 9 నెలల్లో అఖండ మెజార్టీతో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఢిల్లీలోని కాంగ్రెస్ కోటకు సంకేతాలు పంపిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దేనన్నారు.అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు.సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఆయన అందించిన పాలన దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయ మన్నారు.ఎన్టీఆర్ అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. అదేవిధంగా యువమంత్రి నారా లోకేష్ బాబు భవిష్యత్తులో టిడిపికి దిక్సూచిలాగా ముందుకు నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ,మాజీ అధ్యక్షులు రాజన్న,మాజీ జెడ్పిటిసి రెడ్డెప్ప రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణ,రత్నమయ్య,మాజీ సర్పంచులు రమణ,లక్ష్మన్న,జయన్న,రాచవేటివారిపల్లె సర్పంచ్ మధు,రెడ్డెన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున,నందా,పతి ఓబుల్ రెడ్డి,బూత్ ఇంచార్జ్ శంకర,శ్రీనివాసులు, చంద్రారెడ్డి, నరసింహారెడ్డి,జనార్దన్ రెడ్డి,బాబు తవళం సర్పంచ్ రెడ్డప్ప,వేణు,ఉదయ్ కుమార్,పిల్లి రవి,మహేష్ రమణ,బాబు,భద్ర,శివకృష్ణ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ సంస్థలను నిషేధించాలి : సిఐటియు డిమాండ్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులో, జిల్లాలో, ప్రైవేటు ఫైనాన్స్ సూక్ష్మరణాలు సంస్థలు విచ్చలవిడిగా అధిక వడ్డీలు వసూలు చేసి , వేధింపులకు గురి చేస్తున్నారని, వీటిని సూక్ష్మ రుణాల నిషేధ చట్టం, 2014, ప్రకారం, అరికట్టాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ , విలేకరు సమావేశంలో డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మైక్రో సంస్థలో పుట్టగొడుగుల వెలుస్తున్నాయన్నారు.పేద ప్రజలు అమాయకత్వాన్ని పేదల అవసరాలు దృష్టిలో పెట్టుకొని అధిక వడ్డీతో ప్రైవేట్ సంస్థ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నాయన్నారు. డ్వాక్రా గ్రూపుల లాగా పోటీ సంస్థలు పెట్టి , నెల నెల, నూటికి మూడు రూపాయలు, చక్ర వడ్డీ, వేసి వసూలు చేస్తున్నారన్నారు.ప్రైవేట్ సంస్థలు డ్వాక్రా వ్యవస్థను నాశనం చేస్తున్నాయన్నారు. డ్వాక్రా సంస్థల మాత్రమే పొదుపు, చేయడం, బ్యాంకులు, తక్కువ వడ్డీలకు, రుణాలు ఇచ్చి, ఆదుకుంటున్నారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు దళితులను, గిరిజలను డబ్బును ఆశ చూపి చేసే దోపిడిని అడ్డుకట్ట వేయాలని కోరారు.ప్రైవేట్ సంస్థల్లో పని చేసే కిందిస్థాయి సిబ్బందికి 16000 జీతం ఇస్తూ బైకు కు 3500 పెట్రోల్ ఇస్తున్నారన్నారు. మనిషి చనిపోయిన డబ్బులు కట్టాల్సిందే, అని పేద ప్రజలు అవమానం భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటే డ్వాక్రాలోని కిందిస్థాయి సిబ్బందిని నిందిస్తు వేధిస్తున్నారు . ప్రభుత్వం వివో ఎల్ కు గౌరవ వేతనం ద్వారా 10000 అని చెప్పి 8000 ఇస్తున్నారు అది కూడా ప్రతినెలా ఇవ్వడం లేదన్నారు. నిత్యవసరాలు దృష్టిలో పెట్టుకొని వారి జీతాలుపెంచిమహిళాసాధికారతను పెంపొందించాలన్నారు. ఇకనైనా సూక్ష్మ రుణాల నిషేధ చట్టం 2014 అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైక్రో సంస్థలకు, వేధింపులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల సహాయ కార్యదర్శి, నగరపాటి ఆనంద్ పాల్గొన్నారు.




## గురుకుల విద్యాలయాల ప్రవేశాలకు దరఖాస్తు తేదీ పొడిగింపు

**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సీఈసీ గ్రూపులు డిగ్రీ మొదటి సంవత్సరం బిఎ, బిఎస్‌సి , బీకాం గ్రూపుల ప్రవేశాల కొరకు దరఖాస్తులను సమర్పించవలసిన తేదీని ఏపీఆర్ఇఐ సొసైటీ సెక్రటరీ శ్రీ మస్తానయ్య ఆదేశాలతో ఏప్రిల్ 6 వతేదీ వరకు పొడిగించినట్లు గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అన్న మయ్య జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. చెన్నకేశవులు విలేకరుల సమావేశంలో తెలి యజేశారు. దరఖాస్తుల తేదీని పొడిగిం చినట్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించి నాణ్యమైన విద్య మరియు చక్కటి హాస్టల్ కొరకు అందరూ దరఖాస్తు చేసుకొని పెంచిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఏపీఆర్ఎస్ ,క్యాట్ పరీక్ష ఏప్రిల్ 25 వ తేదీ ఉదయం ఇంటర్, డిగ్రీ కళాశాల ప్రవేశాలకు ఏపీఆర్జేసీ,డిసి పరీక్ష ఏప్రిల్ 25వ తేదీ మధ్యాహ్నం అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలో జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులన్నియు ఆన్లైన్లో aprs apcfss.in వెబ్సైట్లో సమర్పించాలని ఏవైనా సందేహాల కొరకు ఈ నెంబర్‌కు 8712625076 సంప్రదించవచ్చును ఆయన తెలిపారు.

## ఉగాది పర్వదినాన ప్రజల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు నూతన తెలుగు సంవత్సరాది "విశ్వావసు నామ" సంవత్సర శుభాకాంక్షలను మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ తెలియజేశారు.తెలుగు ప్రజల కొత్త సంవత్సరం ఉగాది పండుగతో ఆరంభమవుతోందని ఈ ఉగాది "విశ్వావసు నామ" సంవత్సరమని, అధిపతి రవి అంటే సూర్యుడు అని...రవి కిరణాలు ప్రజలకు మంచి చేయాలనిఆకాంక్షించారు.ఈకొత్తసంవత్సరంకొత్తదనాన్ని, నూతనోత్సాహాన్ని తీసుకువచ్చే ఈ పండుగని ప్రతిఒక్కరి జీవితంలో కొత్తవెలుగులుతీసుకురావాలని ఆకాం క్షిం చారు. తీపి,చేదు, కష్టాలు, సుఖాలు కలిసే జీవితంఅనేనిజాన్నిఉగాది పండుగ నొక్కిచెబు తుందని,ఏ పండుగ వచ్చినా బంధువులు,మిత్రులు సంతోషంగా జరుపుకోవడం మదనపల్లె ప్రజల ఐక్యతకు సూచిక అన్నారు. అందరికీ సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలగాలని మన స్పూర్తిగా కోరుతూ సుఖ సంతోషా లతో పండుగలుజరుపుకోవాలనిపేరుపేరునాప్రతిఒక్కరికీనూతన తెలుగు సంవత్సరంఉగాదిశుభాకాంక్షలుతెలియజేస్తున్నాననిఆయన పేర్కొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమానాలు,జైలుశిక్ష తప్పదు

– సీఐ జీవన్ గంగానాథ్ బాబు సూచనలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్,అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వుల మేరకు శనివారం బి.కొత్తకోట మండలంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతుండగా గమనించిన సీఐ జీవన్ గంగానాథ్ బాబు వారి తల్లి తండ్రులను పిలిపించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని,డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తరువాత తల్లితండ్రులు తమ పిల్లలకి వాహనాలు ఇవ్వాలని,డ్రైవింగ్ లైసెన్స్ మరియు హెల్మెట్ తప్పనిసరిగా టూవీలర్ నడుపు వారికి ఉండాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనాలను వారి తల్లిదండ్రులకు ఇచ్చి మరోసారి మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమానాతోపాటు జైలుశిక్ష విధిస్తామని తెలిపారు.

## రాత్రి పూట చంద్రకాంతిలో వికసించే వెరైటీ కలువ పువ్వు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** అటవీశాఖ కార్యాలయంలో రాత్రి పూట చంద్రకాంతిలో వికసించే వెరైటీ కలువ పువ్వు ఉన్నట్లు సిద్దవటం రేంజర్ బి కళావతి తెలిపారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ సాధారణంగా పూలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోపు వికసిస్తాయన్నారు. 6 నెలల క్రితం 8 రకాల కలువ పువ్వులను వివిధ ప్రదేశాల నుంచి తెప్పించి 3 తోట్లలో వేయడం జరిగిందన్నారు. తిరుపతి నుంచి తెప్పించిన కలువ పూలు చంద్రకాంతిలో వికసించడం ప్రత్యేకతగా చెప్పవచ్చునని ఆమె తెలిపారు.

# ఉపాధి పనుల్లో అవినీతి

నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లపై వేటు

**గాలివీడు,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023-24 సంవత్సరానికి గాను 17 గ్రామ పంచాయతీల్లో జరిగిన రూ.11 కోట్ల పనుల్లో రూ. 1,03,633 అవినీతి జరిగినట్లుగా నిర్ధారించిన అధికారులు నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు బాలాజీ,మల్లికార్జున,పురుషోత్తం రెడ్డి,ఖాదర్ బాషాను సస్పెండ్ చేసి, అవినీతి సొమ్మును రికవరీకి అదేశించినట్లు పిడీ వెంకతరత్నం తెలిపారు. శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఓ జవహర్ బాబు అధ్యక్షతన జరిగిన సామాజిక తనిఖీ నివేదిక బహిరంగ సమావేశాన్ని నిర్వహించారు.
ఈసమావేశంలో ఎస్ఆర్పీ సుబ్బారావు, ఎస్టీఎమ్ లోకేస్వర్ రెడ్డి తమ నివేదికలను చదివి వినిపించారు.అందులో భాగంగా పేరంపల్లి రూ.3008, గోపనపల్లె రూ.544,తూముకుంట రూ.4261, ఎగువగొట్టివీడు రూ.1710, గుండ్లచెరువు రూ.14003,కొర్లకుంట రూ.6094, నూలివీడు రూ. 10,004, పూలుకుంట రూ.298, వెలిగళ్ళు రూ.11592,గాలివీడు రూ.12,236,గరుగుపల్లి రూ.3604,పందికుంట రూ.10,518, తలముడిపి రూ.4409,అరవీడు రూ.8614, బొరెడ్డిగారిపల్లి రూ.2,948, సీసీ పల్లి రూ.5,825,గోరాన్ చెరువు రూ.10,165 గ్రామాల్లో అవినీతి జరిగినట్లుగా నిర్ధారించి రికవరీకి ఆదేశించారు.పెద్దఎత్తున అవినీతి జరిగినట్లుగా నిర్ధారణకు వచ్చిన ఉన్నతాధికారులు నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లపై వేటు వేసి ఉరకున్నారే తప్ప అవినీతి లెక్కలు తేల్చడంలో తనిఖీ బృందం విఫలమయ్యిందన్న విషయం బహిర్గతమయ్యిందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.ఈ బహిరంగ సమావేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లక్కిరెడ్డిపల్లి సి.ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎస్సై,ఏఎస్సైలు,పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు.



## టౌన్ బ్యాంక్ వ్యాపార పరిధిని రాయలసీమలో విస్తరిస్తాం

– సాధారణ సమావేశంలో చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ వెల్లడి – ఏకగ్రీవ తీర్మానాలకు డైరెక్టర్లు ఆమోదం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ 2024-2025 రెండవ సాదారణ మహాజన సభ ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో శనివారం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యుల ముందు సీఈవో బ్యాంకు యొక్క తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ్యులు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.అనంతరం అధ్యక్షులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మన అందరిదని దీనికి కాపాడుకోవాల్సిన బాధ్యత మదనపల్లి ప్రజలపై ఉందన్నారు.బ్రిటిష్ కాలంలో అప్పటి చట్టాలు అనుకూలంగా గంగారావు పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో 1924లో స్థాపించారన్నారు.అప్పటి నుంచి అంచలంచెలుక ఎదిగి నేడు 150 కోట్లకు పెట్టుబడుల తో ముందుకు వెళుతుందన్నారు.అంతేకాకుండా మదనపల్లి నుంచి బ్యాంక్ యొక్క వ్యాపార పరిధిని రాయలసీమ ప్రాంతానికి విస్తరించేలా సంబంధించిన అధికారులకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు.బ్యాంక్ నందు డిపాజిట్లు 90.55 కోట్లుగా ఉండగా రావలసిన అప్పులు 64.53 ఉన్నాయని బ్యాంకు యొక్క సొంత నిధులు 12.11 కోట్లు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం ఒక రూపాయి వడ్డీతోనే ప్రజలకు అనేక రకాల అప్పులను అందిస్తున్నామన్నారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని నూట ఒకటో సంవత్సరంలో అడుగుపెట్టడంతో మే నెలలో శత సంవత్సర సంబరాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామని ఆ సంబరాలకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యేతోపాటు మంత్రులను వివిధ పట్టణాలలో ఉన్న టౌన్ బ్యాంక్ సిఈఓలను ఆహ్వానిస్తామని తెలిపారు.ప్రస్తుతం మన బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం కూడా కల్పించామన్నారు.వ్యాపారవేత్తలకు బంగారు నగలపై డైలీ లోన్ టర్మ్‌లోన్ ఓవర్ డ్రాఫ్ సదుపాయం కొనసాగిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ భాస్కర్ (మహర్షి) డైరెక్టర్లు నాదెండ్ల శివన్న,ముక్తియార్,సర్దార్,పసుపుపొడి రవి,భాస్కర్, సీఈవో ప్రసాద్,ప్రజలు,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలో తెలుగుదేశం పార్టీది సరికొత్త అధ్యాయం

– టిడిపి మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ – పెద్దమండ్యంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తెలుగుదేశం పార్టీది సరికొత్త అధ్యాయమని టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ పేర్కొన్నారు.టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ అధిష్టానం,మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించి జైతెలుగుదేశం,జైజై తెలుగుదేశం,ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపిస్తే,ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దానిని మరింత బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవగానికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కార్యదర్శి నారా శీనా,యూనిట్ ఇన్చార్జి,సర్పంచ్ నటరాజ్ నాయక్,మాజీ సర్పంచ్ రఘునాథ్ యాదవ్,మధుకర్ యాదవ్,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్,గ్రామ అధ్యక్షుడు చిన్న రెడ్డిబాషా,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వీర ఓబులేసు,పెద్దన్న,రఫీ,అక్బర్ బాషా,చౌడప్ప,ఇస్మాయిల్,అంజి,మోహన్ నాయక్, హరికృష్ణ, యోగంజన్ రెడ్డి,భరత్,టివి రమణ,తెలుగు యువత కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఇతర అనుబంధ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామివారి బ్రహ్మోత్సవాలు

**వాల్మీకిపురం మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 3 నుండి 11వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 9 గం.ల వరకు అంకురార్పణం, సేనాధిపతి ఉత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీరామ చంద్రమూర్తి వాల్మీకి మహర్షికి దివ్యదర్శన భాగ్యాన్ని కలిగించిన ప్రదేశమే వాల్మీకిపురం. లక్ష్మణ, భరత, శత్రుఘ్న, హనుమంతునితో శ్రీ సీతా సమేతముగా పట్టాభిరాముని పరమ భక్తాగ్రణ్యులైన జాంబవంతులవారు ప్రతిష్టించినట్లుగా వల్మీకము (పుట్ట) నుండి శ్రీరామ చంద్రమూర్తి బయట పడినందున ఈ ప్రదేశం వాల్మీకి పురంగా పేరొచ్చింది. శ్రీ పట్టాభిరామ స్వామి వారి ఆలయ విమానం సుదర్శన విమానంగా ప్రసిద్ధి చెందింది. ఈ సుదర్శన విమానం చోళరాజుల శైలితోను, మండప ద్వార గోపురములు విజయనగర శైలితోను అత్యంత సుందరంగా నిర్మించ బడింది. తొలి తెలుగు వాగ్గేయ కారులు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు వావిలిపాటి శ్రీ పట్టాభిరామునిపై 20కి పైగా కీర్తనలు రచించినట్లు తెలియుచున్నది. శ్రీ పట్టాభి రామాలయము తిరుమల తిరుపతి దేవస్థానం వారు 23.02.1997వ తేదీన దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి మర మ్మతులు జరిపి 12.08.2005వ తేదీన అష్ట బంధన మహా సంప్రోక్షణ నిర్వహించారు. శ్రీ పట్టాభిరామ స్వామి వారికి నిత్యం కైంకర్యా లతో పాటు ప్రతి ఏడాది చైత్ర మాసం నందు నవాహ్నిక బ్రహ్మోత్సవములు, శ్రావణ మాసంలో పట్టాభిషేక మహోత్సవాలు, ఆశ్వీయుజ మాసంలో పవిత్రోత్సవాలు శ్రీ పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ 03 నుండి 12వ తేదీ వరకు తొమ్మిది రోజులు పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులందరూ పాల్గొని శ్రీరామచంద్రమూర్తి వివిధ వాహన సేవలను దర్శించుకుని భగవదనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 8 నుండి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.**వాహనసేవల వివరాలు :** తేదీ 3-04-2025 ఉదయం – ధ్వజారోహణం (ఉదయం 8.30 నుండి 9 గంటల వరకు),రాత్రి – గజవాహనం04-04-2025 ఉదయం – ముత్యపుపందిరి వాహనం,రాత్రి – హనుమంత వాహనం05-04-2025 ఉదయం – కల్పవృక్ష వాహనం,రాత్రి – సింహ వాహనం 06-04-2025 ఉదయం – సర్వభూపాల వాహనం,రాత్రి – పెద్ద శేష వాహనం 07-04-2025 ఉదయం – సూర్యప్రభ వాహనం,రాత్రి – చంద్రప్రభ వాహనం, పల్లకీలో మోహినీ అవతారోత్సవం 08-04-2025 ఉదయం – తిరుచ్చి ఉత్సవం,రాత్రి – కల్యాణోత్సవం (రాత్రి 8 నుండి 10 గంటల వరకు), గరుడ వాహనం (రాత్రి 11 గంటల నుండి)09-04-2025 ఉదయం – రథోత్సవం(ఉదయం 9.30 గంటలకు)రాత్రి – ధూళీ ఉత్సవం( సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు)10-04-2025 ఉదయం – తిరుచ్చి ఉత్సవం,రాత్రి – అశ్వవాహనం, పార్వేట ఉత్సవం11-04-2025 ఉదయం – వసంతోత్సవం (ఉదయం 8 గంటలకు), చక్ర స్నానం ( మధ్యాహ్నం 12.05 గంటలకు) రాత్రి – హంస వాహనం( రాత్రి 8 నుండి 10 గంటల వరకు), ధ్వజా వరోహణం(రాత్రి 10 గంటలకు) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 8న రాత్రి 8 నుండి 10 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణోత్సవం జరుగనుంది.గృహస్తులు(ఇద్దరు) రూ.500/- చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహ స్తులకు ఒక ఉత్తరీయం, రవికె, లడ్డూ ప్రసా దం బహుమానంగా అందజేస్తారు. ఏప్రిల్ 12వ తేదీ ఉదయం 10 నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు ఆలయంలో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరు మంజనం వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు పుష్పయాగం ఘనంగా జరుగనుంది.

# మైనర్లు టు వీలర్ నడుపుట చట్ట విరుద్ధము

- సిఐ పి రాజ



**రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్** : రాజంపేట పట్టణంలో శనివారం అర్బన్ సిఐ కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వు మేరకు రాజంపేట టౌన్ లో మైనర్లు టు వీలర్ నడుపుట చట్ట విరుద్ధము అని, డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తరువాత తల్లి తండ్రులు తమ పిల్లలకి వాహనాలు ఇవ్వాలని, లేనిచో, తల్లిదండ్రుల పైన కేసు పెడతామని ఆయన తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ మరియు హెల్మెట్ తప్పని సరిగా టు వీలర్ నడుపు వారికి ఉండాలని ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్ చిహ్నాలు గురించి డ్రైవర్లు తప్పనిసరిగా అవగాహన కల్గివుండాలి అన్నారు. మద్యం తాగి మరియు అతి వేగంగా వాహనాలు నడపరాదు అలా వాహనాలు నడిపిన యెడల వారిపై కఠిన చర్యలు ఉంటాయని రాజంపేట టౌన్ సిఐ పి రాజ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన మైనర్లకు వాహనాలు ఇవ్వడం ఇలాంటివి ప్రజలు చేయకూడదని ఆయన అవగాహన కల్పించారు.

# రామకృష్ణ కుటుంబానికి టిడిపి ఎన్నారై లోకేష్ కొనిదెల పరామర్శ

- రూ 1.50 లక్షలు ఆర్థిక సాయం అందజేత



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ఇటీవల పుంగనూరు నియోజకవర్గం, చంద్రమాకులపల్లి పంచాయతీ, కృష్ణాపు రానికి చెందిన టిడిపి సానుభూతిపరుడు రామకృష్ణను వైసీపి కార్యకర్త వెంకటరమణ హత్య చేసిన సంగతి విధితమే.ఈ నేపథ్యం లో టిడిపి ఎన్.ఆర్.ఐ విభాగం నాయకులు లోకేష్ కొనిదెల శనివారం కృష్ణాపురానికి వెళ్లి రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.1.50 లక్షలను అందజేసి అండగా ఉంటానని హామీఇచ్చారు.పచ్చని పల్లె సీమల్లో ఇలా రాజకీయ హత్యలకు పాల్పడడం బాధాకరమన్నారు.పోలీసులు అసమర్థత వల్లే ఈ సంఘటన జరిగిందని, రామకృష్ణ గతంలో ఫిర్యాదు చేసినప్పుడు స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదన్నారు.నిందితుడి వెంకట రమణను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధితుడు రామకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ,వారికి తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన భరోసా నిచ్చారు.ఈ కార్యక్రమంలో నవీన్ పెరవలి,రాజేష్ రాటకొండ,నిరంజన్ నాని, మార్పురి రమేష్,వంశీ శ్రీ నరసింహ,గగన్ సాయి,మహేష్ తదితరులు పాల్గొనారు.

# తెలుగు ప్రజలు గర్వించదగ్గ పార్టీ తెలుగుదేశం

- టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

**కురబలకోట,మేజర్ న్యూస్** : తెలుగు ప్రజలు గర్వించదగ్గ పార్టీ తెలుగుదేశం అనిటిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ కితాబు నిచ్చారు.టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి శనివారం అంగళ్లులో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే అఖండ మెజారిటీతో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దేనన్నారు.ఆ మహనీయుడు స్థాపించిన పార్టీని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు,మంత్రి లోకేష్ బాబులు దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారని, పార్టీనితిరుగులేనిశక్తిగాతయారు చేస్తున్నారని కొనియాడారు.పార్టీ శ్రేణులు స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలనిఆయనపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేజారి సదాశివ,అలం వలి పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు అండ తెలుగుదేశం జెండా బడుగుల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్** : పేదలకు అండగా నిలిచేది తెలుగుదేశం జెండా అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు అని లక్కిరెడ్డిపల్లి మండల టిడిపి యువ నాయకుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక దేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో పేద ప్రజల అభివృద్ధి బాటలో నడిపించేందుకు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి సైకిల్ గుర్తులు పెట్టారని , అప్పటి నుంచి నేటి వరకు ప్రజల అండగా తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసీసీ మాజీ సభ్యుడు యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి , బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు , కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య , రాజంపేట పార్లమెంటు డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్ , నాయకులు షేక్ ఆరీఫ్ , సిద్దక వెంకట్రామి రెడ్డి , మసూద్ , వెంకటేష్ గురుస్వామి , జనార్దన్ రెడ్డి , నస్రుద్దీన్ , మాండ్ల రామాంజనేయులు , మూగి వెంకటరమణ , రమణ గురుస్వామి , విశ్వనాధ్ , పక్కీరయ్య , మల్లి , సంజీవ రాజు , యోగాంజనేయులు , భాస్కర్ రెడ్డి , గంట వెంకట కృష్ణ , హేమంత్ ,రవి,శంకర్,తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సిటిఎంలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కేక్ టచ్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశాల మేరకు సిటిఎం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి రాంప్రసాద్,చల్లా నరసింహులు,మిట్టపల్లి రాజు ఆధ్వర్యంలో టిడిపి 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల శ్రేయస్సు కోసం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆయన స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇప్పటికి 43 వసంతాలు పూర్తి చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం అన్నారు. ఇంతటి సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో మరింత ధృఢంగా తయారవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన: కొరుముట్ల శ్రీనివాసులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు: పవిత్రమైన రంజాన్ ఉపవాస మాసం సందర్భంగా ఈరోజు సాయంత్రం పట్టణంలోని జామియా మసీదు నందు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ కోరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు(అల్పాహార విందు) కార్యక్రమానికి హాజరై వారితో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం ముస్లిం సోదర సోదరీమణులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం మసీదు బయట ఉన్న టీ దుకాణం నందు వారితో కలిసి మాటామంతి చేసిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ అన్వర్ భాష, ముజీబ్, కరిముల్లా,రౌఫ్, షేక్ మస్తాన్, ఇర్ఫాన్,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, కొరెడ్డి సిద్దయ్య, రైల్వే బోర్డు మెంబర్ తల్లం భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది,రంజాన్ పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకోండి





**సిద్దవటం మేజర్ న్యూస్** : ఉగాది, రంజాన్, పండుగ హిందూ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి, దశరథ రామా నాయుడు, తెలియజేశారు మండల కేంద్రమైన భాకరాపేట నందు శనివారం వారు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది, రంజాన్ పండుగ హిందూ ముస్లిం సోదరులు భక్తి భావనతో ఐకమత్యంగా చేసుకోవాలని రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నెలపాటు పవిత్రంగా ఉపవాసాలు ఉన్నారని అల్లా అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రతి హిందు సోదరులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు